

# డా. రావి రంగారావు పద్యకవితలు- ఒక పరిశీలన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎం.ఫిల్. సిద్ధాంత గ్రంథం

శ్రీమతి ఓలేటి ఉమాసరస్వతి

# డా. రావి రంగారావు పద్యకవితలు-

# ఒక పరిశీలన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎం.ఫిల్. పరిశోధన గ్రంథం**


## శ్రీమతి ఓలేటి ఉమాసరస్వతి

**పరిశోధన పర్యవేక్షకులు**

## శ్రీ కొడాలి సోమసుందరరావు



**ప్రచురణ**

## సాహితీమిత్రులు

**20/151-1, మోనికా రెసిడెన్సీ,**

**కొబ్బరితోట, చిలకలపూడి,**

**మచిలీపట్నం-521002**

**Cell 9247581825**

# Dr. RAVI RANGARAO PADYAKAVITHALU-
# OKA PARISEELANA

( M.Phil. Thesis- Degree awarded by Acharya Nagarjuna University, 2009 )

**By Smt. OLETI UMASARASWATHI,**
**TELUGU PANDIT,**
**Z P HIGHSCHOOL,**
**VADLAMANNADU, KRISHNA DT.**

## Research Director:

**Dr. Kodali Somasundara Rao,**
**Head, Dept. of Telugu,**
**A.N.R. COLLEGE,**
**GUDIVADA, Krishna Dt.**

**SAAHITHEEMITRULU, MACHILIPATNAM**
**20/151-1, MONICA RESIDENCY,**
**KOBBARI THOTA, CHILAKALAPUDI,**
**MACHILIPATNAM-521002**

**PUBLICATION NO : 94**

**FIRST Ebook : JANUARY 2013**

**PRICE : Rs. 200/**

# 1. జీవన రేఖలు

ఎందరినో కవులుగా తీర్చిదిద్దడానికి సాహితీ సేద్యం చేసిన కర్షకుడు, విద్యార్థులలోని అందమైన భావాలకు మాటలు కూర్చడం నేర్పిన మాటల మాంత్రికుడు, కవిత్వపు ఆనవాళ్ళను గుర్తించి ఆధునికతను రంగరించిన భావుకుడు, అతి నవ్యకవితా ధోరణులు తనలో ఆకు తొడిగిన దగ్గర నుంచీ తానే తోటమాలియై కవితా వృక్షాన్ని 'రావి' వృక్షంలా ఎదిగేటట్లు చేసిన సాహితీ మూర్తి, 'సాహితీ మిత్రులు' సంస్థను స్థాపించి సాహిత్య విలువలను పెంచి పోషించిన 'సాహిత్య రథసారథి' డా॥ రావి రంగారావు.

## విద్యాభ్యాసం - వివాహం - ఉద్యోగం

గుంటూరు పక్కనే ఉన్న అనంతవరప్పాడులో జూలై 10, 1952న జన్మించారు. వీరి తల్లిదండ్రులు వీరయ్య, తల్లి అచ్చమ్మ. వీరి వంశంలో చదువు నేర్చిన వారెవరూ లేరు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన రంగారావు సాహితీ సేద్యం చేసి ఎన్నో గ్రంథాలను పండించారు. రావి వీరయ్య స్వగ్రామం రాచవారిపాలెం.ఇది ప్రకాశం జిల్లా మారుమూల గ్రామం అవడంతో ఆయన అనంతవరప్పాడుకు తన మకాం మార్చారు. ఇది గుంటూరు పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వుండడం వల్ల రంగారావు గారికి చదువుకోవడానికి వీలైంది. ఐదవతరగతి వరకు అనంతవరప్పాడులో, ఆ తరువాత గుంటూరులోని యాదవ ఉన్నతపాఠశాలలో, కాలేజీ విద్య హిందూ కళాశాలలో అభ్యసించారు.

డిగ్రీ రెండవ సంవత్సరంలోనే నర్రా వీరయ్యగారి కుమార్తె ప్రభావతితో వీరి వివాహం జరిగింది. సంపాదన లేని రంగారావుగారి దంపతులకు రెండు సంవత్సరాలకే కుమార్తె పుట్టటం, వెంటనే ఉద్యోగం రావడం జరిగింది.

తిరుపతిలో 'టెలిగ్రఫిస్టు' ఉద్యోగం పొందిన వీరు రాత్రి ఉద్యోగం, పగలు చదువుతూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ., (తెలుగు) పి.జి. డిగ్రీ పొందారు. బి.ఎడ్., ఎం.ఎడ్. డిగ్రీలు పూర్తి చేశారు. తరువాత మచిలీపట్నం ఆంధ్రజాతీయ బి.ఎడ్. కళాశాలలో

తెలుగు లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. ఆ తరువాత భాషాశాస్త్రంలో డిప్లొమా, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీలో 'డిప్లొమా ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్' చేశారు. 1994లో 'మినీ కవిత - విద్యావిలువలు' అన్న అంశంపై ఎం.ఫిల్., 1998లో 'పిల్లల్లో మినీ కవిత్వ రచనా నైపుణ్యాలు" అనే అంశంపై నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పట్టాను పొందారు. తెలుగు బోధనా నైపుణ్యాలను పెంచే గ్రంథాలు వ్రాసారు. కవిగా ఎంత ప్రసిద్ధులో, అధ్యాపకునిగా అంతే సుప్రసిద్ధులు. ఆంధ్ర జాతీయ బి.ఎడ్., కళాశాల ప్రిన్సిపల్‌గా కళాశాలకు పూర్వకళను అందించే దిశగా ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల బి.ఎడ్., కళాశాలల 'బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా నియమితు లయ్యారు. వీరిని వరించిన ప్రతి పదవికి న్యాయం చేశారు.

**రచనకు ప్రేరణ :-** ఆరవ తరగతి చదివేటపుడు 'లవకుశ' చిత్రంలోని పద్యాలు వీరికి 'పద్యం'పై మమకారాన్ని కలిగించాయి. పాఠశాల ప్రాథమికోన్నత స్థాయిలో ఛందస్సుపై అవగాహనను పెంచుకొని ఆకాశవాణిలో 'సమస్యాపూరణం' కార్యక్రమానికి పద్యాలు పంపుతూ పద్యరచనకు శ్రీకారం చుట్టారు. వావిలాల సోమయాజులు, ప్రసాదరాయ కులపతి, పొన్నెకంటి హనుమంతరావు, ఓరుగంటి నీలకంఠశాస్త్రి మొదలైన వారి శిష్యరికం వల్ల వీరిలో సాహిత్యాభిలాష పెరిగింది.

విప్లవ రచయితల సంఘం ఏర్పడి విప్లవ కవిత్వం వెలువడుతున్న రోజుల్లో యువకుడైన రంగారావు కలం పట్టారు. నాగభైరవ కోటేశ్వరరావు ప్రోత్సాహం, పైగంబర కవియైన సుగమ్‌బాబు, దేవీప్రియ, ఓల్గా పరిచయం వల్ల ప్రాచీనమైన 'పద్యం'లో ఆధునికమైన విప్లవభావాలు పొసగవని గ్రహించారు. వచన కవితలు గేయాలు రాస్తూనే "పద్యరచన" వదిలి పెట్టకుండా "అమృత వృక్షం", "రావి శతకం" అనే పద్యగ్రంథాలు వెలువరించారు.

**సాహిత్య సేవ :-**

కవితకు 'సంక్షిప్తత' ప్రాణం అని వీరి అభిప్రాయం. భారతి, ప్రగతి, ఆంధ్రజ్యోతి, ఆంధ్ర సచిత్ర వార పత్రికలో అనేక వచన రచనలు చేసారు. 1981లో యువతరంతో కవితలు వ్రాయించి ప్రోత్సహించే లక్ష్యంతో 'సాహితీ మిత్రులు' సంస్థను ప్రారంభించారు. రాళ్ళబండి

కవితాప్రసాద్ శతావధాన, ద్విశతావధాన కార్యక్రమాలను నిర్వహించడం వల్ల పద్య కవితపై రంగారావు గారికి అభిమానం పోలేదన్నది స్పష్టం. బందరు చరిత్రలో తిరుపతి వేంకట కవుల తరువాత శతావధాన, ద్విశతావధాన కార్యక్రమాలు నిర్వహించిన ఘనత రంగారావుదే.

1984 నుండి 'యువకవిత' త్రైమాసిక పత్రికను తొమ్మిది సంవత్సరాలు నడిపారు. పలు సభలలో 'పద్య ఆశు కవితా' ప్రదర్శనలు ఇచ్చారు.

**రచనలు :** మినీకవితోద్యమ రథసారథ్యాన్ని వహించిన రంగారావుగారు గుడ్‌మార్నింగ్, ముఖంపుల్ల, కలలో కవిత, సూర్యుళ్ళ గెలుపు, రేజరులో సూర్యుడు, తెల్లచీకటి, గుండెదీపాలు, ఎన్నికల చెణుకులు, వెలుతురు వేళ్ళు, కుంకుడు కాయ, మినీ కవితలలో – మెనీ భావాలు, వచన కవితోదయం, కవితాలోచనమ్, మినీకవిత శిల్ప సమీక్ష, అగ్గిపెట్టె, రావి పొడుపుకథలు మొదలైన పుస్తకాలు రాశారు. ఇవికాక అనేక కవితల సంకలనాలకు సంపాదకత్వం వహించారు.... ఇలా కవిగా, సాహిత్య విమర్శకులుగా విద్యార్థులలో కవితారచనా శక్తిని వెలికి తీసే దిశగా ప్రోత్సహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సమాజానికి అందిస్తున్న బోధనాపద్ధతుల రూపశిల్పి. ఇలాంటి వీరికి "నిప్పులా బతికేదే బతుకు" అని బ్రతికి చూపిన ఆత్మాభిమాన దేవత రత్తమ్మత్త వీరికి ఆదర్శం.

వీరు మినీకవితల సంపుటాలు ప్రచురించినా, వచన కవితల సంపుటాలు ప్రచురించినా, సాహిత్య విమర్శ వ్యాసాల సంపుటాలు ప్రచురించినా, పద్యకవిత్వం మీద ప్రారంభమైన తొలిప్రేమ వీరు మరవలేదనటానికి సాక్ష్యాలు వీరు రాసిన పద్యకవితా సంపుటాలు "అమృతం చెట్టు", "రావి శతకం".

# 2. పద్య కవిత్వ ప్రాధాన్యం

మానవుడు రసజీవి. తనకు కలిగిన ఆనందానుభూతులు వ్యక్తపరచడానికి ప్రయత్నించడం ప్రకృతిలోని దృశ్యాలకు తాను స్పందించడము ఏనాడు జరిగిందో ఆనాడే కవిత్వము ఆవిర్భవించిందని చెప్పవచ్చు. కవిత్వం సనాతనమైనది, నిత్యనూతనమైనది కూడా. కవిత్వాన్ని నిర్వచించడానికి ప్రామాణికమైన ప్రాతిపదిక లేదు. కొందరు ప్రాచీన, పాశ్చాత్య కవుల నిర్వచనాలు కొంత మటుకు కవిత్వాన్ని నిర్వచించడానికి ఉపయుక్త మవుతున్నాయి. కవిత్వం అనేది భావనాబలం, ఆలోచనాశక్తి, కల్పనకు మూలం.

'మను సంతతివాడు మానవుడు' అని వ్యుత్పత్యర్థం, మానవుడు జ్ఞాన సంపన్నుడు. తనకు కలిగిన అనుభూతులను తెలియజేయుటకు భాష అనే అద్భుత సాధనాన్ని సమకూర్చుకున్నాడు.మానవుని నాగరికతకు మూలం భాష. భాష వినిమయానికే గాక సంతోషదుఖాఃలను ఆనంద విచారాలను తెలియజేయడానికి మేలైన భాషణంతో భాషిస్తూ విలక్షణంగా చెప్పగలిగే లక్షణాన్ని కలిగివున్నాడు. ఈ విలక్షణ సామర్థ్యమే ఇతరులకు ఆనందం కలిగించే చక్కటి మాటలుగా, పాటలుగా మారాయి. అవే లలితకళలు, రసానంద జనకాలు.

ఇతర కళలపై ఆధారపడని స్వతంత్ర కళ కవిత్వం. కావ్యసృష్టి చేయువాడు కవి.

**"అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః**

**యధాస్మైరోచతే విశ్వమ్ దదేవం పరివర్తతే"**

కవి ప్రజాపతిః బ్రహ్మ. అతడు ఈ సమస్త విశ్వాన్ని ఎలా చూస్తాడో ఆ విధంగా కావ్యం అవతరిస్తుంది. వైదిక మంత్రములలో "కవిర్మనీషి పరిభూః స్వయంభూః" అని కవి శబ్దం. కవి శబ్దం "పరమాత్మ" అనే అర్థంలో కనిపిస్తున్నది. క్రమముగా అది ఋషిపరంగా

చెప్పబడింది. "నా నృషిః కురుతే కావ్యమ్" కవయః క్రాంతదర్శినః" అనే లోకోక్తులు కవిని "ఋషి"గా ప్రతిపాదిస్తున్నాయి. పూర్వము వైదిక ఋషులే కవులు. అయితే దర్శన శక్తి ఉన్నంత మాత్రాన ఋషులంతా కవులు కాలేరు. తాము దర్శించిన విషయాన్ని వ్యక్తీకరించే సామర్థ్యం కలిగిన వ్యాస,వాల్మీ కాదులు మాత్రమే కవులైనారు.

క్రీ.శ.1వ శతాబ్దము నాటికి పూర్వమే భరతుడు నాట్యశాస్త్రాన్ని రచించాడు. దృశ్య, శ్రవ్యకావ్యాలకు భేదం పాటించలేదు. ఇతని దృష్టిలో కావ్యమంటే "మృదుపదార్థంతో కూడుకొని ప్రసాదగుణమయముగా ఉండాలి" కావ్యమనేది...

**[1]"ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తితమ్"[1]**

కావ్యానికి ఇతివృత్తం శరీరం. రసం సౌందర్య హేతువు అన్నాడు భరతుడు.

**దండి - [2]"ఇష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యమ్"[2] అన్నాడు.**

రమణీయమైన అర్థంతో కూడిన పదాల సమాహారం కావ్యమని దండి అభిప్రాయం.

భోజుడు - **[3]నిర్దోషం గుణవత్కావ్యమలంకారై రలంకృతమ్**

**"రసాత్మకం కవిఃకుర్వన్ కీర్తిం ప్రీతించ విందతి"[3]**

తదనిర్దోష గుణాలంకార రసవంతమైన వాక్యం కావ్యం అని అర్థం.

ముమ్మటుడు - **[4]'కావ్యప్రకాశం'లో కావ్య స్వరూపాన్ని**

**"తదదోషౌ శబ్దర్థౌ సగుణావనలంకృతీ పునఃక్వాపి"[4]**

దోషములు లేని శబ్దార్థాలు కావ్యం అన్నారు. దోషరహితములు, గుణసహితములు, క్వాచిత్కముగా నిరలంకృతములైన శబ్దార్థములు కావ్యమని ఇతని అభిప్రాయము.

వామనుడు - **[5]"కావ్యమ్ ఖలుగ్రాహ్యమ్ ఉపాదేయం భవతి అలంకారాత్,**

**కావ్యశబ్దో ఽ యంగుణాలంకార సంస్కృతయోః శబ్దార్థయోః వర్తతే"[5]**

గుణాలంకారయుక్తమైన శబ్ధార్థము కావ్యమని ఇతని అభిప్రాయము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1413**

* * *